
చలపాది
హనుమంతరావు




# పుట్టిన రోజు పండుగ

"పాపం! పొరపాటు పడ్డాడు. ఆ తొందరలో టిఫిన్ బిల్లు అరవై పైసలు పోను ఒక రూపాయి నలభై పైసలు ఇవ్వటానికి బదులు నాలుగు రూపాయల నలభై పైసలు ఇచ్చాడు. అయినా నాకెందుకు? అతని డబ్బులు అతనికే ఇచ్చేస్తాను."

"ఉండుండు. హోటలువాళ్ళు మరీ కాల్చుకు తింటున్నారు. ఇంతింత ఇడ్లీ. ఒక్కొక్కటి పది పైసలు. పచ్చడి రుచే వుండటం లేదు. ఉప్మా ఆరిపోయింది తెచ్చాడు. అట్టు అయితే సరిగ్గా కాలనే లేదు. ఇక కాఫీ సంగతి సరేసరి. అలాంటప్పుడు పొరపాటుగా ఇచ్చిన డబ్బుల్ని మనం మళ్ళీ ఎందుకు వాపసు చేయాలి? మోసాన్ని మోసంతోనే జయించాలి."

"ఛీ నా బుద్ధి పాడుగాను. అతని తయారీ అతనిది. అతని రేట్లు అతనివి. ఇష్టమై వెళ్ళి ఇవ్వు ఇదేంటి? డబ్బు వుంచుకుందామని కాకపోతే?"

"అవును. వుంచుకుంటాను. ఆ హోటల్లో క్లీనరుకు కూడా ఎంత నిర్లక్ష్యం? సరిగ్గా టేబుల్ తుడవనే తుడవడు. ఆరోగ్యానికి ఎంత నష్టం? ఇక సప్లయర్లున్నారు చూశారూ? పిలిచిన గంటన్నరకు వస్తుంటారు. లోపలకు వెళ్ళగానే రావేరారుగా? దీనివలన మనకు ఎంత టైమ్ వేస్టం టారు? మన టైమ్‌కు విలువలేదా, ఏమిటి? ఇదే రైలు ప్రయాణమయితే యీపాటికి ఇంటికి వెళ్ళివుండేదికదా? ప్రయాణమే ఆగివుంటే ఎంత నష్టం వచ్చి వుండేదంటాను. వెతక

మూడు రూపాయలకు బదులు మూడురెట్లు నష్ట పోయి వుండేవాడిని."

"ఛీ పాడు ఆలోచన. అలస్యమయ్యే కొద్దుంటే లేచిపోతేసరి పోయేదానికి యీ ఆలోచనంతా యేంటి?"

"నిజమే. కాని యీ హోటలు పదార్థాల వలన ఆరోగ్యం ఎంత నాశనమవుతున్నదంటారు? గాంధీగారు అధికారానికివస్తే ముందు యీ హోటళ్ళను మూసివేయించుతానన్నారంటే అందులో ఎంత నిజముందను కున్నారు. పబ్లిక్ హెల్తువంతా వీళ్ళ ఇన్‌షాపిష్షాలమీద ఆటాడిస్తు న్నారు. అసలు యీ హోటలు యజమాన్లు "కాని జీవన్ రూల్సు సరిగా అప్లై చేస్తున్నారా, అంటాను. మనం రోగాలతో చస్తే, ఫరవాలేదు గాని, మష్టి యీమూడు రూపాయలకు వచ్చిందేమిటే? ఇది ఏ మూల కబురు?"

"ఎంతపని జరిగింది? ఆ మూడు రూపాయలు అక్కడే ఇస్తే సరిపోయేదానికి యిప్పుడువెళ్ళి యిస్తే ఏం బాగుంటుంది? జరిగిందేదో జరిగింది. ఇప్పుడనుకొని ఏం లాభం?"

ఛీ దరిద్రం. వెధవ మూడురూపాయల వల్ల రాత్రంతా నిద్రే సరిగ్గా పట్టలేదు. ఇప్పుడే వెళ్ళి యిచ్చివస్తాను. ఏదో పొరపాటు జరిగిందను కుంటాడు లే.

...మూడు రూపాయల్లో ఒకరూపాయి చిన్న దోవలోనే ఖర్చయింది. ఐదు రూపాయలనోటు యిస్తే ఏమనుకుంటాడో? అతని డబ్బులు ఖర్చు పెట్టుకొని బుద్ధి మార్చుకొని యిస్తున్నా నని అనుకోడూ? నోటుమార్చి అతని డబ్బులు అతనికే యిచ్చేస్తాను...అయినా చిన్న జరిగిన దానికి యివ్వాళ యివ్వటం ఏం బాగుంటుంది? అయిందేదో అయింది ఇంకా కొంతకలిపి ఆ డబ్బులు బీదలకు యిచ్చేస్తాను. పీడా వదులు తుంది. మనశ్శాంతిగానన్నా వుంటుంది."

"హోటలు యజమాని పొరపాటున నాకు అదనంగా మూడు రూపాయలు యిచ్చాడు. ఇంకొక మూడు రూపాయలు కలిపి మొత్తం ఆరు రూపాయలు బీదలకు యిచ్చాము. అయినా మనస్సులో "అర" గానేవుంది. అతనికి కలిగిన నష్టం వీళ్ళకు పంచితే ఎలా పోతుంది? కాబట్టి ఆయన దగ్గరకేవెళ్ళి డబ్బులిచ్చి క్షమాపణ కోరతాను. కాకుంటే నాకు రెండు మూళ్ల ఆరు రూపాయలు నష్టం అవుతుంది. కానియ్, ఇంత టితో యీ పీడా విరగడై పోతుంది... అయినా యింత కొద్దిదానికి యిలా బాధపడటం ఏం బాగుంటుంది? చివరికి నేనే నష్టపోయాను గదా? ఇక ముందు జాగ్రత్తపడితే సరిపోతుంది.

చిన్న బలహీనత వల్లనేగదా అప్పుడే యివ్వకుండా యింత అవస్థ పడటం?"

* * *

"ఇప్పుడుమటుకు ఏం మునిగిపోయింది? వారం అయితే కానియ్, ఎప్పటికయినా అర అరే. తప్పులనేవి మానవసహజం, తప్పుచేయకుండా "ఎవరూ వుండరు. "తప్పులెన్నువారు తండోపతండంబు లుర్వీజనులకెల్ల నుండుతప్పు" అన్నారు. మరి ఎందుకు అనవసరంగా బాధ పడటం... కాని "వారం" తరువాత యివ్వటం ఏం బాగుంటుందనేదే సందేహం?'

* * *

"నెలరోజు లయింది. ఇవ్వాలంటే యివ్వనూ లేను. ఉంచుకోవాలంటే వుంచుకోనూలేను. ఏమిటి యీ బలహీనత? ఇచ్చివేస్తే సరిపోయే దానికి ఎందుకీ వూగిసలాట? ఇక ఆలోచించ రాదు. కళ్ళుమూసుకొని యిచ్చేస్తాను... కాని నెలరోజుల తరువాత యిస్తే అతను ఎంత నవ్వుకుంటాడు? నలుగురిలో పరిహాస మేగా?"

* * *

ఈ నాటికి సరిగా సంవత్సరం. ఇంకే మిస్తాను? నా బొంద. తల దిమ్మెక్కిపోతున్నది అయినా ఇదేం ఖర్మ? నన్ను పిశాచంలాపట్టి పీడిస్తో వుంది. ఇకనుండి నా కిదే పుట్టినరోజు పండుగ.


*1971. సంక్రాంతి శుభాకాంక్షలు.*

# "ఆంధ్ర సాహితి పదావళి నెం. 3."

రామవరం (RAMAVARAM) వయా : చెల్లూరు. తూ.గో. జిల్లా: ఆంధ్ర.

[సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి నడపబడుచున్న సాహిత్య పోటీ]

## రు. 1900 లు గెలుపొందండి! ఆల్ కరెక్టుకు మాత్రమే.

[సంక్రాంతి సందర్భముగా బహుమతి మొత్తము పెంచడమైనది.]

గళ్లాలు 6 మాత్రమే; కూపను 1 కి రుసుం రు. 1-00. ఒకే సారి 4 కూపనులు పంపిన వారికి ఒక లఘు కూపను ఉచితం. [లఘు కూపను 1, 3, 5, 6, ప్రశ్నలు మాత్రమే.]

N. B. ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి స్పెషల్ బహుమతులు :—

మొదటి బహుమతి రు 150. రెండవ బహుమతి రు 75 మూడవ బహుమతి రు 50. ఆల్ కరెక్టుకు రు. 900. లఘు కూపను ఆల్ కరెక్టు రు 500. ప్రత్యేక బహుమతి రు500. (గమనిక : ది 6-1-1971 వరకు మాకు చేరిన ఆల్ కరెక్టుగల కూపనులకు మాత్రమే ప్రత్యేక బహుమతి వర్తిస్తుంది.)

ముగింపు తేదీ : 15-1-1971 ఫలితములు : 20-1-71 ఆంధ్రజ్యోతి డైలీలో చూడండి

విజేతలందరికి బహుమతుల సొమ్ము ది 25-1-1971 న M.O. ద్వారా పంపబడును.

ఆధారములు : 1. లోకం ధన / ఆనందమయం. 2. ఎవరితోనైనా స్నేహం / విరోధంచేయుటం చాల సులభం. 3. పురుషుడు / స్త్రీ స్వభావరీత్యా అపకారవాది. 4. సుందరమైన ప్రకృతిలరిస్తే చిత్ర లేఖనం/కవిత్వం అబ్బవచ్చు 5. మానవ / దేశ సేవ జన్మసాఫల్యమునకు మూలము. 6. పూర్వం రాజులు విద్వాంసు / విదూషకులను పోషించేవారు.

నిబంధనలు : 1. రచయిత (త్రి)లు వాడిన పదమే సరియైనది. మీరు కరెక్టు అనుకున్న పదములు తెల్లకాగితముపై వరుసగా వ్రాసి పంపవచ్చును. ఒకరు ఎన్ని కూపనులనైనా వ్రాసి పంపవచ్చును. 2. కూపను ఒక్కింటికి రుసుం ఒక రూపాయిచొప్పున M.O. ద్వారా పంపుతూ. M.O. రశీదు కూపనులకు జతపర్చవలెను. M.O. రశీదు జతపర్చని కూపనులు అంగీకరించబడవు. 3. ఒకరి కంటె ఎక్కువ మంది ఆల్ కరెక్టుగా ఉన్నచో ఆ సొమ్ము సమానంగా పంచబడును. ఆల్ కరెక్టు ఎవరూ లేనిచో ఒక తప్పుతో వచ్చిన వారందరికి సమానంగా పంచబడును. 4. ముగింపు తేదీని కూడా మీ కూపనులు "ఎక్స్‌ప్రెస్ డెలివరీ" ద్వారా పంపవచ్చును. విజేతల లిస్టు, పదావళి నెం. 4 కూపనులకు 25 పైస స్వంత అడ్రసు గల కవరు పంపవలెను. కూపనులలో మీ అడ్రసులు విడి అక్షరములతో స్పష్టముగా వ్రాయవలెను. 5. మేనేజ్‌మెంట్ వారిదే తుది నిర్ణయం.